## వంద పడకల ఆస్పత్రిని త్వరిత గతిన పూర్తి చేసి మెరుగైన వైద్యం అందిస్తాం : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



8లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 8, జనవరి 2024 | 16 పేజీలు


## కొనసాగుతున్న ధరఖాస్తుల

# ఆన్‌లైన్ నమోదు



- ముగిసిన ప్రజాపాలన గ్రామసభలు
- జిల్లాలో 3,62,203 ధరఖాస్తుల స్వీకరణ
- భారీగా వచ్చిన ధరఖాస్తులు
- ఈ నెల 17లోపు ఆన్‌లైన్ నమోదుకు చర్యలు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ప్రజాపాలన గ్రామసభలు ముగియడంతో ధరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు జిల్లాలో ముమ్మరంగా కొనసాగుతుంది. ఆయా మండలాల, మున్సిపాలిటీల పరిధిలో వచ్చిన ధరఖాస్తులను ఒక్కొక్కటిగా కంప్యూటరీకరణ చేస్తున్నారు. గత రెండు రోజులుగా పనులు వేగవంతం చేశారు. తహసీల్దార్‌లు, మండల అభివృద్ధి అధికారులు, బృందాల్లోని సభ్యులు ధరఖాస్తుల కంప్యూటరీకరణ పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ నెల 17లోపు ధరఖాస్తుల నమోదు ప్రక్రియ పూర్తిగావించాలని ప్రభుత్వం ఆదేశించడంతో సెలవు దినాల్లో సైతం అధికారులు నమోదు పనుల్లో మునిగి తేలుతున్నారు. భారీగా ధరఖాస్తులు రావడంతో ఆన్‌లైన్ నమోదును వేగవంతం చేయక తప్పడం లేదు. ప్రభుత్వం నిర్ణయించిన సమయంలోపు ధరఖాస్తుల నమోదు జరగకపోతే ఇబ్బందులు తప్పవనే ఉద్దేశ్యంతో అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు, 475 గ్రామపంచాయితీలు, ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి.

2వ పేజీలో...





8లో...

## లిఫ్ట్ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**హుజూర్‌నగర్, హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 7 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్, కోదాడ డివిజన్‌లో ఉన్న లిఫ్ట్ రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేసి రైతులను ఆదుకుంటామని నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హైద్రాబాద్‌లో ఆదివారం మంత్రి కార్యాలయంలో పంచాయితీరాజ్, ఆర్‌అండ్‌బి, ఐడిసి అధికారులతో ఆయన సమీ క్ష సమావేశం నిర్వహించారు. అనేకచోట్ల రైతులు నిర్వహిస్తున్న లిఫ్ట్‌లు సక్రమంగా పనిచేయడం లేదని లిఫ్ట్ రైతులు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. అనేక చోట్ల లిఫ్ట్‌లకు సంబంధించిన మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు దొంగలుపడి వాటిని ఎత్తుకెళుతున్నారని ఈ సమస్యపరిష్కారం కోసం 1లేదా 2 లిఫ్ట్‌లకు ప్రత్యేక జెఈ లే దా డీఈ స్థాయి అధికారిని నియమించాలని ఐడిసి ఉన్నతాధికారులను ఆదేశించారు.

## గొర్రెల పంపిణీ పథకం

# ఉడినట్లేనా..?

- రాజకీయ చక్రబంధంలో గొల్ల కురుమలు విలవిల
- బ్యాంకుల్లోనే మూలుగుతున్న కోట్ల రూపాయలు
- కొత్త సర్కారు కరుణించేనా

**గుండాల ప్రభాతవార్త:** ఆరేళ్ళు గడుస్తున్నా.. అసంపూర్తిగానే జీవాల పంపిణీ కార్యక్రమం ఆగిపోయింది. రెండో విడత గొర్రెల కోసం అనేకమంది లబ్ధిదారులు తమ కాంట్రిబ్యూషన్ కింద డిడిల రూపేనా వేలాది రూపాయలను ప్రభుత్వానికి చెల్లించారు. తొమ్మిది నెలలు గడిచిపోతున్న గొర్రెల పంపిణీ కార్యక్రమం అటకెక్కినట్లే కనిపిస్తుంది, గత ప్రభుత్వం అక్టోబర్ మాసంలో గొర్రెల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయడానికి కసరస్తు చేస్తున్న తరుణంలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయింది. ఫలితంగా గొర్రెల పంపిణీ కార్యక్రమం అర్ధాంతరంగానే ఆగిపోయింది.

2 లో..



# కొనసాగుతున్న ధరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు

మొదటి పేజీ తరువాయి

గత ఏడాది డిసెంబర్ 28 నుండి 2024, జనవరి 6 వరకు గ్రామసభలు నిర్వహించిన స గతి తెలిసిందే. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా ఐదు గ్యారెంటీ పథకాలకు ధరఖాస్తులు స్వీకరించగా ఎక్కువగా రేషన్ కార్డులు, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లకు ధరఖాస్తులు వచ్చాయి. జిల్లా వ్యాప్తంగా 58 బృందాలను నియమించి 3425 కౌంటర్లు ఏర్పాటు చేసి ధరఖాస్తులను స్వీకరించారు. కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీల్లో 141వార్డుల్లో ధరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. అధిక శాతం మంది ప్రజలు ధరఖాస్తులు చేసుకోవడంతో నమోదు 90 శాతం పైగానే జరిగింది. స్వకరించిన ధరఖాస్తులు ఆన్‌లైన్ చేసేందుకు జిల్లా కేంద్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఆమా మండలాల్లో ఆపరేటర్లు టీమ్‌లుగా ఏర్పడి ధరఖాస్తుల వివరాలను పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 500 మందికి పైగా ఆపరేటర్లు విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 3,62,203 ధరఖాస్తులు స్వీకరించారు. 475 గ్రామపంచాయితీల్లో 2,84,834 ధరఖాస్తు వచ్చాయి. ఐదు మున్సిపాలిటీలలో 77,369 ధరఖాస్తులు మొత్తంగా 3,62,203 ధరఖాస్తులు స్వీకరించారు. అభయహస్తం పథకంతో పాటు ఇతర ధరఖాస్తులు కూడా స్వీకరించి ప్రజలకు రశీదులు అందజేశారు. జిల్లాలో ప్రజాపాలన ఈ నెల 6తో విజయవంతంగా పూర్తిగావించారు. అందజేసిన ప్రతి దరఖాస్తు వివరాలను ముందుగా రికార్డులలో నమోదు చేసుకున్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్ నమోదు కార్యక్రమం కొనసాగుతుంది. 8 రోజుల పాటు జిల్లాలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి విజయవంతం చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంతగానో కృషి చేశారు. ఐదు మున్సిపాలిటీలలో 100 బృందాలు కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో 389 బృందాలను ఏర్పాటు చేసి ఆయా కేంద్రాల్లో ప్రజాపాలనలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించి ప్రత్యేక అధికారుల సమక్షంలో నియమించిన డేటా ఎంట్రీ ఆపరేటర్లు డేటా నమోదు చేస్తున్నారు. రోజువారీగా నమోదు చేసిన ధరఖాస్తుల వివరాలు ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తెలియజేస్తున్నారు. ఈ నెల 17లోపు ధరఖాస్తులన్నీ నమోదు చేయకపోతే ఇబ్బందులు తలెత్తనున్నందున ప్రభుత్వ ఆదేశాల మేరకు వేగవంతం చేస్తున్నారు. ఆన్‌లైన్ నమోదులో పొరపాట్లు చోటుచేసుకోకుండా ముందుగానే ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు. ప్రత్యేక అధికారులు కూడా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదును పర్యవేక్షిస్తూ ఆపరేటర్లకు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. పలుచోట్ల కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల కొరత ఉండడంతో ఏదో విధంగా సమకూర్చుకుని నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. ధరఖాస్తులు స్వీకరించేటప్పుడు వివరాలన్నింటిని అధికారులు రికార్డులలో నమోదు చేశారు. సదరు సమాచారాన్ని సైతం పరిశీలించి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా తీసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఆయా మండలాల, మున్సిపాలిటీల్లో అధికారులు ప్రజాపాలన ధరఖాస్తుల నమోదులో నిమగ్నమయ్యారు. కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ఇతర అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## వివాహిత అదృశ్యం

- కేసు నమోదు



హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 7 ప్రభాతవార్త : హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన బాణోతు యాకు భార్య మల్లిక (21)కనిపించడం లేదని భర్త ఫిర్యాదు చేశారని ఎస్ఐ జహంగీర్ తెలిపారు. ఈనెల 6వతేది 4 నెలల గర్భవతి అయిన భార్య మల్లిక, 16నెలల కుమారుడితోపాటు నిద్రించిందని, తెల్లవారుజామున 4.30గం.లకు లేచి చూసేసరికి ఇంటిలోలేదని చుట్టుపక్కల గా లించి ఆచూకి తెలియకపోవడంతో పోలీసుల దృష్టికి తీసుకొచ్చి కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఆచూకీ తెలిసినవారు హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు సమా చారం అందించాలని ఎస్ఐ కోరారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సాగర్ ఎమ్మెల్యే జైవీర్



హాలియా, ప్రభాతవార్త, జనవరి 7 : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నల్లగొండ జిల్లా ఎస్పీ చందనదీప్తిని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా అభినందనలు తెలియజేసి పలు విషయాలను చర్చించారు.

## గొర్రెల పంపిణీ పథకం ఉడినట్లేనా..?

మొదటి పేజీ తరువాయి

ఇటీవల నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గత తొమ్మిది నెలల క్రితం డీడీల రూపేనా చెల్లించిన వేలాది రూపాయలు బ్యాంకుల్లోనే మూలుగుతున్నాయే తప్ప తమ గోస పట్టించుకునే నాధుడే కరవయ్యారని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. కాగా రాజకీయ చక్రబంధంలో గొల్ల కురుమలు కొట్టుమిట్టాడాల్సిన దుస్థితి నెలకొన్నది. జీవాల పంపిణీ కార్యక్రమం నాడు అడుగుల ముందుకు ఆరడుగుల వెనుకకు అన్న చందంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయలేకపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఉపెన్నికలు వచ్చినా అక్కడ పాలకులకు గుర్తు వచ్చేది ఈ గొల్ల కురుమల సామాజిక కుటుంబాలే.. ఒక్కసారి మాట ఇస్తే తప్పరని భావించిన పాలకులు గొల్ల కురుమలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న మహోన్నతలక్ష్యంతో 2017 సెప్టెంబర్ 2న జీవాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఏడాదిలోపే జీవాల పంపిణీ కార్యక్రమాన్ని ముగించాలని ప్రభుత్వం తొలుత భావించింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారులు అలసత్వం, నేతల నిర్లక్ష్యంతో ఆరు సంవత్సరాలు గడిచిపోయిన గొర్రెల పంపిణీ అర్ధాంతరంగా ఆగిపోయింది. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం గతంలో ఉన్న యూనిట్ ధరను పెంచుతూ మార్గదర్శకాలను జారీ చేసింది. యూనిట్ కాస్ట్ 1లక్ష,75వేలుగా నిర్ణయించింది. లబ్ధిదారుని వాటాగా రూ.43,750 నిర్ణయించగా ప్రభుత్వం నుంచి ఒక లక్ష 31 వేల, 250 లబ్ధిదారులకు అందాల్సి ఉంది ప్రభుత్వం ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న యూనిట్లను సకాలంలో గ్రౌండింగ్ చేసే జీవాల కాపరులకు చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలి

నార్కట్‌పల్లి, జనవరి 7 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో ఉన్న ఉదయ సముద్రం ప్రాజెక్టు పిల్లాయిపల్లి ధర్మారెడ్డి కాలువ పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంను కోరారు.ఆదివారం ఆయనను వారి నివాసంలో కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశం ఆధ్వర్యంలో మండల సిపిఎం బృంద సభ్యులు ఎమ్మెల్యేను కలుసుకుని మండలంలోని మరిన్ని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలని,యల్లారెడ్డిగూడెంలో దేవస్థాన భూములను నిరుపేదలకు పంపిణీ చేయాలని, గ్రామంలో సర్వీసు రోడ్డును త్వరగా పూర్తి చేయాలని కోరారు.దీనిపై వేముల వీరేశం సానుకూలంగా స్పందించినట్లు సిపిఎం నాయకులు తెలిపారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కమిటి సభ్యులు చింతపల్లి బయ్యన్న, దండు రవి, జాల యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులందరికీ అండగా తోటి విద్యార్థులు





**నార్కట్‌పల్లి, జనవరి 7 ప్రభాతవార్త:**నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులకు తోటి విద్యార్థులు అండగా ఉండాలనే సంకల్పంతో పాఠశాలలో వివిధ సంవత్సరాలలో చదువు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులందరూ కలిసి "స్వాన్" స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నార్కట్‌పల్లి పేరుతో సంఘాన్ని స్థాపించి దాని ద్వారా ఆపదలో ఉన్న పూర్వ విద్యార్థులకు ఆసరాగా నిలుస్తున్నారు తోటి విద్యార్థులు.ఆదివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వాన్ కాలమానిని ఆవిష్కరించి మతి చెందిన పూర్వ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఇటీవలి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విష్ణు దంపతుల పిల్లలు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున రెండు లక్షల రూపాలను పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. 2009-2010 బ్యాచ్‌కు చెందిన ఆదిమల్ల లోకేష్ అనారోగ్యంతో మృతి చెందగా అతని తల్లిదండ్రులకు, చెల్లికి రూ.50వేలు అందజేశారు.పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు తమ తోటి వారికి సహాయం చేయడానికి ఒక సంఘంగా ఏర్పడడం ఎంతో ఆనందాయకంగా ఉందని దీనిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని తమ తోటివారికి సహాయ పడాలని, పాఠశాలలో చదువుపూర్తి చేసుకున్న వారు ఎవరైనా సభ్యులుగా చేరవచ్చని వ్యవస్థాపకులు మామిండ్ల సత్తిరెడ్డి అన్నారు.కార్యక్రమంలో వ్యవస్థాపక సభ్యులు దుశ్చర్ల సత్యనారాయణ, రవీందర్, మహేష్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వనజాత, రాణి, ఉదయశ్రీ, యాదగిరి రెడ్డి, 1995 ఉండి 2018 బ్యాచ్ వరకు చదువుకున్న విద్యార్థులు ఒకే చోట సమావేశమై తమ తమ జ్ఞాపకాలను పంచుకున్నారు.

## రామచంద్రుకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వేముల



నార్కట్‌పల్లి, జనవరి 7 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అక్కెనపల్లి గ్రామానికి చెందిన ముద్దం రామచంద్రు మృతి పట్ల నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి రామచంద్రు పార్థి దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.ఆయన వెంట మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, శ్యామసుందర్ రెడ్డి, యాదయ్య తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరగాళ్ళతో తస్మాత్ జాగ్రత్త

నార్కట్‌పల్లి, జనవరి 7 ప్రభాతవార్త

ఇటీవలి రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తులను ఆయా గ్రామ పంచాయితీ లలో సమర్పించిన ప్రజలు సైబర్ నేరగాళ్ళతో తస్మాత్ జాగ్రత్త అని కాంగ్రెస్ పార్టీ నాయకులు జెనిగె కనకయ్య ఒక ప్రకటనలో మండల ప్రజలను కోరారు.కొందరు సైబర్ నేరగాళ్ళు ఫోన్ చేసి మీకు ఇల్లు మంజూరైందని ఓటిపి నెంబర్ చెప్పమని అని వాటి ద్వారా బ్యాంకులోని డబ్బులను మాయం చేస్తున్నారు కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు కూడా అందరినీ జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారని ఆయన అన్నారు.

# ఎమ్మెల్యే జైవీర్‌కు అయోధ్య అక్షింతలు అందజేత

హాలియా, ప్రభాతవార్త. జనవరి 7: అయోధ్య రామమందిరం ప్రారంభం సందర్భంగా అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అతి పవిత్రమైన అక్షింతలను గడపగడపకు పంచే కార్యక్రమంలో భాగంగా అదివారం మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సమక్షంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డికి అయోధ్య అక్షింతలను హాలియా రామాలయ కమిటీ అధ్వర్యంలో అందజేశారు. ఈసందర్భంగా మేళ తాళాలతో, మహిళ భక్తుల నడుమ జైవీర్‌రెడ్డికి అక్షింతలను అందజేసి జానారెడ్డిని, జైవీర్‌రెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, రామాలయ చైర్మన్ మోహన్‌రావు, రేపాల వెంకన్న, రైస్‌మిల్లర్స్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, బజరంగ్ దళ్ సేవా అధ్యక్షులు వెంకట్, మురళి అయ్యగారు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, పాంపాటి శ్రీనివాస్, కాకునూరి నారాయణగౌడ్, మిట్టపల్లి వాసులు, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, రేపాల సంతోష్, గుర్రం ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకట్ నారాయణరెడ్డిన్ల, మురళి, గౌని రాజారమేష్‌యాదవ్, పగడాల నాగ



రాజు, ప్రవీణ్‌రెడ్డి, తెలపోలు శేఖర్, వీరమళ్ల కృష్ణయ్య, చిట్టిపోలు కరుణా సాగర్, శ్రీనివాస్, మంచుకొండ శ్రీనివాస్, కొత్తమాస్ శ్రీనివాస్, చింతల చంద్రారెడ్డి, లింగయ్య, ఊరే వేణు, వెంపటి శ్రీనివాస్, బచ్చు సతీష్, కొండూరు గణేష్, నోముల మహేష్, చిట్టిపోలు శ్రీనివాస్, మంచుకొండ వెంకటేశ్వర్లు, రవి, శంకర్, సముద్రాల దామోదర్, వెంకన్న, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడా రంగంలో రాణించాలి

చిట్యాల, జనవరి 07,ప్రభాతవార్త:



యువత చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. యంగ్‌స్టార్ క్రికెట్ లీగ్ తెలంగాణ అండర్ 23 స్టేట్ మ్యాచ్‌కు సెలక్ట్ అయిన పాకాల మధును ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, బొడ్డు శ్రీను, పట్ల జనార్ధన్, తదితరులు ఉన్నారు.

# ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## యస్.బాబు ఈయు రాష్ట్ర అధ్యక్షులు

నల్లగొండ అర్బన్, జనవరి 07, ప్రభాతవార్త: ఆర్టీసి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్క రించాలని ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నల్లగొండ మాఖ్దూంభవన్‌లో నిర్వహించిన నల్లగొండ రీజియన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఎంప్లాయిస్ యూనియన్ అండగా పోరాడుతుందని అన్నారు. ఆర్టీసి కార్మికులకు పెండింగ్‌లో ఉన్న రెండు పిఆర్‌సిలు, డిఏ ఏరియర్స్, సిసిఎస్, పిఎఫ్ బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్టీసిలో కార్మిక సంఘాలు వెంటనే పునరుద్ధ రించాలని చట్టాలను అమలు చేయాలని కోరారు. ఆర్టీసిలో గుర్తింపు ఎన్నికలు జరపాలని




అన్నారు. కార్మికులు వచ్చిన్నకర శక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏఐటియుసి కార్యదర్శి ఎంప్లాయిస్ యూని యన్ జిల్లా గౌరవాధ్యక్షులు పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికులంతా ఏఐటియుసి జెండా కింద హక్కుల కోసం పోరాటాలకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. కార్మికులకు ఇచ్చిన హామీలను కొత్త ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. తక్షణమే ఆర్టీసిలో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వెంకట్‌గౌడ్, ఏఐటియుసి కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి మంగ, రీజియన్ కార్యదర్శి బాసాని వెంకటయ్య, ఎండి మైనుద్దీన్, ఏ లింగస్వామి,జె.నర్సింహ, కె. శ్రీను, పి.హరి, మన్సూర్, ఏ.దాస్, హసన్‌బాబా, ఇబ్రహీం, కె. మల్లయ్య, జానిపాష, ప్రభాకర్, వివిఎస్‌రెడ్డి, సత్తయ్య, జలందర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు అనుముల మండల సర్వసభ్య సమావేశం

హాలియా, ప్రభాతవార్త. జనవరి 7: అనుముల మండల సర్వసభ్య సమావేశా న్ని అనుముల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మి అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వసభ్య సమావేశానికి సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, అధికారులు సకాలంలో తమ నివేదితలతో హాజరుకావాలనితోరారు.

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య....

## -కుటుంబ ఆర్థిక పరిస్థితులే కారణాలు

పెద్దఅడిశర్లపల్లి,జనవరి07,ప్రభాతవార్త:





కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా మద్యానికి,చెడు వ్యసనాల కారణం గా వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఆదివారం నాడు చోటుచేసుకుంది,గుడిపల్లి పోలీసులు తెలిపిన కథనాలు ప్రకారం తిరుమలగిరి గ్రామాని కి చెందిన భాషిపాక భాస్కర్ 45సం,వృత్తి లారీ డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషి చేవాడు, గత కొంత కాలంగా కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా మద్యానికి,చెడు వ్యసనాలకు భానిసై పనికి వెళ్లకుండా శనివారం సాయంత్రం సమయంలో అతిగా మద్యం సేవించి,ఆ మత్తులో ఇంట్లోనే ఉరేసుకున్నాడు,ఆదివారం నాడు మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపల్లి ఎస్ఐ ఎ.రంజిత్‌రెడ్డి తెలిపారు.

# చిట్టిపోలు యాదగిరిని పరామర్శించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

హాలియా, ప్రభాతవార్త. జనవరి 7: నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి తల్లి రాములమ్మ ఇటీవల మృతి చెందడంతో అదివారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి యాదగిరి నివాసంలో అయనను పరామర్శించారు. ఈసందర్భంగా రాములమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ పాండు రంగారెడ్డిని, తిరుమలగిరి వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డిలకు చిట్టిపోలు యాదగిరి మెమెంటోలను అందజేసి శాలువాలతో సన్మానించారు.



కార్యక్రమంలో నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, చింతలూరి రవి, శ్రీనాథ్, ఇస్రం లింగస్వామి, అనుములకోటేష్, గడ్డం సజ్జన్, అబ్దుల్ కరీం, పాతనబోయిన కోటయ్య పాల్గొన్నారు.

# అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

రామన్నపేట, జనవరి7 ప్రభాతవార్త: అత్యంత పవిత్రమైన అయోధ్య రాముడి అక్షింతలు ఆదివారం మండల కేంద్రంలోని ఎంప్లాయిస్ కాలనీలో భక్తులు ర్యాలీగా వెళ్లి ఇంటింటికీ పంపిణీ చేశారు. అంతకుముందు స్థానిక ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయంలో అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో రామభక్తులు కన్నెగంటి వెంకటేశ్వరాచారి, భాసరాజు అశోక్, లవణం ఉపెందర్, సింధం లింగయ్య, కట్కూరి భిక్షపతి, మాంద్ర సత్య నారాయణ, అక్కెనపల్లి ప్రవీణ్, గంగాపురం భూపాల్‌గౌడ్, చిన్నపాక స్వామి, చంద్రగిరి వెంకటేష్, గురుకు సైదులు, లవణం వెంకటేష్, మామిళ్ళపల్లి ధీరజ్, మాంద్ర నవీన్, వంశి, మోటె సుధీర్, వడ్లకొండ సాయి, నామనంది వినయ్ పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచార కార్యక్రమం

కేతేపల్లి, జనవరి 07,ప్రభాతవార్త:




చెరుకుపల్లి గ్రామ పరిధిలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి హెల్త్ డిపార్ట్‌మెంట్ మరియు ఏపిజివిబి బ్యాంక్ వారు నిర్వహించిన ప్రభుత్వ పథకాల ప్రచార కార్యక్రమంలో భాగంగా చెరుకుపల్లి గ్రామ సర్పంచ్ బొస్క ప్రసాద్, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది ఏపిజివిబి బ్యాంకు సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

చిట్యాల, జనవరి 07.ప్రభాతవార్త: చేతి వృత్తిదారులంతా ఐక్యంగా ఉన్నప్పుడే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని చిట్యాల మాజీ సర్పంచ్ జిట్టనగేష్ అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నాడు తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను వివిధ వృత్తిదారులతో కలిసి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, రజకవృత్తి దారుల సంఘం జిల్లా నాయకులు ఐతరాజు యాదయ్య, అక్కెన పల్లి నాగయ్య, నలపరాజు శేఖర్, తీగల కృష్ణయ్య, అమరోజు రాములు, వెలిమినేటి అంజయ్య, నలపరాజు సైదులు, ఐతరాజు శంకర్, సైదులు తదితరులు ఉన్నారు.



## ప్రాంతీయ జీవ వైవిధ్య సదస్సుకు ఎంపిక

నడిగూడెం, జనవరి 7 ప్రభాతవార్త



జాతీయ జీవ వైవిధ్య సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 9, 10న హైద్రాబాద్ లో నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం ఆవరణలో నిర్వహించనున్న ప్రాంతీయ జీవ వైవిధ్య సదస్సుకు నడిగూడెంకు చెందిన ప్రకృతి సేద్య సంధానకర్త, పుడమి అవార్డు గ్రహీత మొలుగూరి గోపిని ఎంపిక చేశారు. నిర్వహణ సంస్థల నుండి ఆహ్వాన పత్రం అందినట్లు గోపి తెలిపారు. ఈ సదస్సుకు ఏడు రాష్ట్రాలు, నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి ఎంపిక చేసిన ప్రతినిధులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఆయన ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. జీవ వైవిధ్యంపై ఈ సదస్సును నిర్వహించనున్నారు.

## సాగర్ నీటిని విడుదల చేయాలి

నడిగూడెం, జనవరి 7 ప్రభాతవార్త



తాగు నీటి అవసరాల నిమిత్తం సాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా జరిగిన సిపిఎం సర వ్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున శ్రీశైలం నుండి సాగర్‌కు నీటిని విడుదల చేయించి తాగు నీటి అవసరాలు తీరేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలు పెరిగి యాసంగి వరి పంటను కాపాడుకోవచ్చన్నారు. సాగర్ ఎడమ కాలువ కింద ఎంతో మంది రైతులు యాసంగి వరి సాగు చేయలేదన్నారు. సాగర్ నీటిని విడుదల చేస్తే రైతులు నష్టపోకుండా ఉంటారన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు లతీఫ్‌బాబు, అనంతుల కృష్ణయ్య, బీరవెల్లి సీతారాంరెడ్డి, మల్లెల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

నడిగూడెం, జనవరి 7 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని సిరిపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యలమర్తి శౌరి అన్నారు. గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి జంపాల శ్రీను ముందుకు వచ్చి తెలుగు విద్యావాలంటీర్‌గా విధులు నిర్వహించినదుకు గాను మూడు నెలల గౌరవ వేతనాన్ని ప్రకటించగా ఆదివారం వాలంటీర్ కాంపాటి కోటయ్యకు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న శ్రీనును ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాలలో తెలుగు భోదించే ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యావాలంటీర్‌ను నియమించి విద్యాభోదన చేయించి విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వేముల వెంకటేశ్వర్లు, వెంపటి మనోహర్‌రావు, వల్లభనేని వెంకటవరప్రసాద్, తాళ్లూరి రమేష్, దారా వెంకటరత్నం, జంపాల సత్యనారాయణ, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ముగ్గుల పోటీలు

కోదాడ రూరల్, జనవరి 7 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ స ందర్భంగా జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నేడు శ్రీమన్నారాయణ కాలనీలోని సాయిస్నేహ నిలయం ఇంటి వీధిలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల మహిళలు సకాలంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ముగుగలకు కావాల్సి న రంగులను మహిళలు తమ వెంట తెచ్చుకోవాలన్నారు.

## జనవరి 17లోగా ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

మునగాల, జనవరి 7 ప్రభాతవార్త



ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీ ధరఖాస్తులను ఈ నెల 17లోగా సక్రమంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆర్‌డివో సూర్యనారాయణ సూచించారు. ఆదివారం స్థానిక తహసీల్దార్, మండల పరిషత్ కార్యా లయాల్లో ప్రజా పాలన ధరఖాస్తులను ఆన్‌లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటా ఎంట్రీ సిబ్బంది ఆన్‌లైన్ నమోదులో ఎలాంటి పొరపాట్లు చేయకుండా స క్రమంగా నమోదు చేయాలన్నారు. సంబంధిత అధికారులు నిర్దేశిత గడువులోగా ఆన్‌లైన్‌లో నమోదు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ ఆంజనేయులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్షింతల ఊరేగింపు

మునగాల, జనవరి 7 ప్రభాతవార్త



అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్స వం సందర్భంగా మండలానికి వచ్చిన అక్షింతల పంపిణీని రామభక్తులు ఆదివారం నిర్వహించారు. నర్సి ంహాపురం శ్రీ కోదండరామస్వామి దేవాలయం నుండి కోదండామాపుం, కిష్టాపురం గ్రామాలకు భక్తులు ఊరేగింపుగా ఇంటింటికి వెళ్లి అక్షింతలు అందజేశారు. అయోధ్య రామమందిర తీర్థ ట్రస్టు నుండి వచ్చిన అక్షింతలను ఆలయం నుండి ఊరేగింపుగా వెళ్తూ అక్షింతలు అందజేశారు. అయోధ్య రామాలయం ప్రాణప్రతిష్ట అనంతరం ప్రతి ఇంట్లో ఐదు దీపాలను వెలిగించి అక్షింతలను తలపై వేసుకోవాలని రామభక్తులు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అనంతగిరి, జనవరి 7 ప్రభాతవార్త



పరజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ అనిల్‌రెడ్డి తెలిపారు. కొందరు సైబర్ నేరగాళ్లు ప్రజాపాలనకు ధరఖాస్తులు ఇచ్చారా, సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామని చెప్పి ఓటిపిలు అడిగే అవకాశం ఉందని సూచించారు. మొబైల్ టిపిలు అడిగితే చెప్పకుండా హెల్ప్‌లన్ నెంబర్ 1930కు ఫోన్ చేయాలన్నారు. ఫోన్ కలవకపోతే సైబర్ క్రైమ్.గౌట్. ఇన్ మెయిల్ ఐడికి పంపాలని తెలిపారు. సైబర్ నేరగాళ్లతో ప్రజలు అప్రమత ంగా ఉండాలని తెలిపారు.

## కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా

చిట్యాల రూరల్, జనవరి 07, ప్రభాతవార్త:

వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటో ప్రమాదవశాత్తు బోల్తాపడిన సంఘటన చిట్యాల మండలంలోని గ్రామ శివారులో శనివారం రాత్రి చోటు చేసుకుంది. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన 13 మంది కూలీలు వ్యవసాయం పనులకు వెళ్ళి తిరిగి ఆటోలో వస్తున్న క్రమంలో గ్రామశివారులోని జేబి వెంచర్‌లోని ఓ మలుపు వద్ద ప్రమాదవశాత్తు ఆటో బోల్తాపడింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలు పలువురికి స్వల్ప గాయలు కాగా, మాలిగ దివ్య, బత్తుల అండాలుకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం చౌటుప్పల్‌లోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆటో డ్రైవర్ మూలమలుపు వద్ద అతివేగంగా, అజాగ్రత్తతో నడపడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు బాధితులు తెలిపారు. బాధితురాలు అచ్చిన భవాని భర్త రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

## ధర్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, జనవరి 7,ప్రభాతవార్త



మండలంలోని పామన్‌గుండ్లకు చెందిన మండల కాంగ్రెస్ నాయకులు కనుకుల ధర్మారెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద చికిత్స పొందుతుండగా ఆదివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పరామర్శించారు. ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వీరేశం వెంట మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సి ంహ, ధర్మారెడ్డి కుటుంబసభ్యులు,పార్టీ నాయకులు ఉన్నారు.

## ఎమ్మెల్యే వీరేశాన్ని సన్మానించిన వికలాంగ ఉద్యోగులు

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్,నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంని కలిసి సన్మానించారు. అదేవిధంగా 2024 సంవత్సరం జిల్లా శాఖ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరిస్తూ,వికలాంగ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేవిధంగా చూస్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ ప్రధానకార్యదర్శి చిరబోయిన లక్ష్మయ్య, నల్లగొండ జిల్లా శాఖ గౌరవ అధ్యక్షులు కంచర్ల అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు రుద్రాక్ష శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బంటు నాగేందర్, కోశాధికారి కాసర్ల లింగారెడ్డి, గజ్జెల రామకృష్ణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరామచంద్రుల వారి అక్షింతలు ఊరేగింపు

**నాగార్జునసాగర్, జనవరి 7, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో ఆదివారము అయోధ్య శ్రీరామచంద్రుల వారి అక్షింతలను శ్రీరామ భక్తులు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. నాగార్జునసాగర్‌కు అయోధ్య శ్రీరాముని అక్షింతలు శనివారం భక్తాంజనేయ దేవాలయానికి చేరుకున్నాయి. ఆదివారం సాయంత్రం బాజీరావు ఆంజనేయస్వామి, దేవాలయం నుండి కోదండ రామాలయం వరకు అక్షింతలను భాజా భజంత్రీలతో భక్తుల భజనలతో రామనామ స్మరణతో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు దీపాలతో ఊరేగింపుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఉప్పల శ్రీపాదశాస్త్రి కోదండ రామాలయం అర్చకులు వెంకట శివప్రసాద్ శాస్త్రి, జంగయ్య, కుకడాల మల్లికార్జునరావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాములు, నాగరాజు, శ్రీను, రమేష్‌జి, ఈశ్వరయ్య, రాజు, అశోక్ తది తరులు, ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులు వివిధ కార్మిక సంస్థల భక్తజనం పాల్గొన్నారు.



# పాదయాత్ర నిరుపేద ఉద్యమకారులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

నేరేడుచర్లటౌన్ జనవరి 7 ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమంలో పాదయాత్ర నిర్వహించిన ఉద్యమ నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ ఆడబిడ్డలవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు వెలుగువనిత కోరారు. తెలంగాణ ఆడబిడ్డల ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ నుండి హైద్రాబాద్‌కు 2007 ఫిబ్రవరి 10న నిర్వహించగా పాదయాత్రలో పాల్గొన్న ఉద్యమకారులతో ఆదివారం నేరేడుచర్లలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చి 10సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యమకారులకు న్యాయం జరగలేదని విచార ణ వ్యక్తం చేశారు. ప్రస్తుత కాం గ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు 250 గజాల భూమిని ఇస్తానని ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. పాద యాత్రలో పాల్గొన్న నిరుపేదలందరికీ భూమిని కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో వెంపటి దేవమ్మ, పాదయాత్ర కోకన్వీనర్ ఎర్రమళ్ల శ్రీనివాస్, జలగం సుగుణ, ఆడబిడ్డలవేదిక ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.మాలాంబి,



గౌరవాధ్యక్షురాలు ఎడవెల్లి పద్మ, కోశాధికారి కొండ్ర సోమమ్మ, కుమ్మరి లక్ష్మమ్మ, గుమ్మడి సైదమ్మ, ఎస్‌కె.నాగుల్, బండి లలిత తదితరులు పాల్గొన్నారు.




# నెల్లూరు వద్ద రోడ్డు ప్రమాదఘటనలో నేరేడుచర్ల మహిళ మృతి

### సంక్రాంతికి కూతురింటికి వెళుతుంటే కబళించిన మృత్యువు

నేరేడుచర్లటౌన్ జనవరి 7 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను కూతురు కుటుంబంతో కలిసి ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకుందామని కొడుకు వెంటబెట్టుకొని కూతురింటికి బయలుదేరిన మహిళనుదారి మధ్యలోనే రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబళించిన సంఘటన జరిగింది. దీంతో నేరేడుచర్లలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతురాలి బంధువుల వివరాల ప్రకారం నెల్లూరు వద్ద ఆదివారం తెల్లవా రుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నేరేడుచర్లకు చెందిన మంత్రిప్రగడ సీతమ్మ (56) అసువులు బాసింది. నేరేడుచర్ల మున్సిపాల్టీకి చెందిన మంత్రిప్రగడ సీతమ్మ 12 సంవత్సరాల క్రితం భర్త శేషగిరిరావు చనిపోవడంతో కుమారుడు సీతారాంతో వెంకట్రామా థియేటర్ సమీపంలో నివాసం ఉంటుంది. ఆంధ్రప్రాంతంలో సంక్రాంతి పండుగను అత్యంత వైభవంగా జరుపుకుంటారని నెల్లూరులో నివాసంఉంటున్న కూతురు కీర్తి, అల్లుడు సునీల్ పండుగకు రావాల్సిందిగా సీతమ్మను ఆహ్వానించారు. కూతురు ఆహ్వానం మేరకు సీతమ్మ కొడుకు సీతారాంతో శనివారం రాత్రి నెల్లూరు వెళ్లేందుకు మిర్యాలగూడడిపోకు చెందిన తిరుపతి ఆర్టీసి బస్ ఎక్కారు. ఆదివారం తెల్లవారుజామున 5.30గం.ల సమయంలో నెల్లూరుకు సమీపంలోని గూడూరు మండలం ముంచెర్ల జాతీయ రహదారిలో విపరీతంగా కురుస్తున్న మంచు కారణంగా రోడ్డుపక్కన నిలిచి ఉన్న లారీని గమనించని బస్ డ్రైవర్ లారీ వెనుకవైపు నుండి ఢీ కొట్టాడు. దీంతో బస్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా డ్రైవర్ వెనుక సీటులో కూర్చున్న సీతమ్మ కొడుకు సీతారాములు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులందరినీ సమీప ఆస్పత్రికి తరలించగా సీతమ్మ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచింది. కొడుకు సీతారాం తీవ్రగాయాలతో మృత్యువుతో పోరాడుతున్నట్లు తెలిపారు. దీంతో నేరేడుచర్లలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మిర్యాలగూడ, జనవరి 7 ప్రభాతవార్త



పట్టణంలోని కెఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 194-97లో బిఏ విద్యనభ్యసించిన విద్యార్థులంతా తాము చదువుకున్న కళాశాలలో కలుసుకున్నారు. సీనియర్ అధ్యాపకులు రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన సమ్మేళన సభలో కళాశాలతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకోవడంతో పాటు కళాశాలలో నేర్చుకున్న విద్య విజ్ఞానంతో పాటు ప్రస్తుత స్థితిని ఒకరికొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ అధ్యాపకులు కంచర్ల యాదగిరిరెడ్డి, డాక్టర్ కోటేశ్వర్‌రావు, పి.ప్రభాకర్‌రావు, పి.రాజేశ్వరి, బక్కా శ్రీనివాసాచారి, ఎస్.చంద్రయ్య, పూర్వ విద్యార్థులు చెన్న శ్రీనివాస్, లక్ష్మినారాయణ, రంగనాథ్, సుందర్, వేణు, దశరథనాయక్, బట్టు వెంకటేశ్వ ర్లు(విటి)యాదవ్,అరవింద్, పరిమళ, వెంకటమ్మ, ధనలక్ష్మి, సునంద తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు...హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ,జనవరి 7 ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం కొండ్రపోలు గ్రామంలోని నార్కట్‌పల్లి-అద్దంకిపై మైసమ్మ దేవాలయంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధికారప్రతినిధి పగిడి జీడయ్యయాదవ్ గుడి వద్ద రూ.1లక్ష వ్యయంతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గుడి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్,సర్పంచ్ పరంగి రాంబాబు, గాలం వెంకన్నయాదవ్, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి,ఉపసర్పంచ్ పాపయ్య, ఖాదర్, పగిడిపాటి వెంకట్‌రెడ్డి, పగిడి అంజయ్య, రమేష్, సైదయ్య, శ్రీను, కనకారెడ్డి,జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌ఎస్‌యుఐ నాయకులకు నామినేటెడ్ పదవులు కల్పించి ఆదుకోవాలి

తుంగతుర్తి, జనవరి 7 ప్రభాతవార్త:



ఎన్ఎస్‌యుఐ మండలాధ్యక్షుడు కొండగడుపుల ప్రవీణ్ మాట్లాడుతూ తొమ్మిదేళ్ల అధికారంలో లేకున్నా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్ట నష్టాలు ఎదుర్కొని అహర్నిశలు కృ షి చేశామని నూతనంగా ఏర్పడిన కాం గ్రెస్ ప్రభుత్వంలో ఎన్ఎస్‌యుఐ నాయకులకు నామినేటెడ్ పదవులు కల్పించి ఆదుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అరాచకాలు, ఆగడాలు ఎదురునిల్చిన పార్టీ కోసం పని చేశామని కొనియాడారు.

# ఇస్కబావిగూడెంలో అయోధ్యరాముడి అక్షింతల పంపిణీ

మాడ్గులపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:



అయోధ్యలోని రామాలయంలో ఈనెల 22 జరగనున్న శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట నేపథ్యంలో రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మాడ్గులపల్లి మండలం ఇస్కబావిగూడెం చేరుకున్న శ్రీరాముడి పూజిత అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయోధ్య నుండి అక్షింతలను గ్రామంలోని రామాలయంలో భద్రపర్చి ఉంచిన అక్షింతలకు మరిన్ని కలిపి శ్రీరామనామనదుమ శ్రీరామభజన చేస్తు భక్తి పరవశంతో గ్రామంలోని ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ నిమ్మల గోవిందమ్మ, ఉపసర్పంచ్ పుట్ట మంజుల, పురప్రముఖులు భక్తులు పాలుట్ల బాబయ్య, మొల్లాల కృష్ణారెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, కేతనపల్లి రేణుక, యల్లారెడ్డి, మంచికంటి అమృతరెడ్డి, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, మొల్లాల శ్రీనివాస్‌రెడ్డి, కట్టా అప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

త్రిపురారం, జనవరి 7 ప్రభాతవార్త



మండలంలోని రాగడప గ్రామానికి చెందిన జక్కుల నవ్య ఆదివారం అకస్మికంగా మరణించడంతో నిడమనూరు ఎంపిపి వైర్మన్ మర్ల చంద్రారెడ్డి ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యుల్ని పరామర్శించి సాను భూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచులు బొల్లం వెంకటేశ్వర్లు, రేపూరి కోటయ్య, బిఆర్ఎస్ అను బంధ సంఘాల అధ్యక్షులు సైదయ్యయాదవ్, మాదా ధనలక్ష్మి, నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు, పెద్ద వెంకటయ్య, వెంకయ్య, యూసుఫ్, శ్రీనివాస్, సైదులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడు పనికెర లింగయ్య విగ్రహావిష్కరణ

శాలిగౌరారం 07 ప్రభాతవార్త



తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలం గురజాల గ్రామంలో స్వాతంత్ర సమర యోధుడు పనికెర లింగయ్య మొదటి వర్ధంతి సందర్భంగా వారి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంభపురి జగద్గురువుల 68వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీర్ల ఐలయ్య

**ఆలేరు ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణ కేంద్రంలో కొలనుపాక గ్రామంలో శ్రీమద్ రంభాపురి జగద్గురువుల 68వ జన్మదినోత్సవ వేడుకలు పురస్కరించుకొని, ఆదివారం కర్ణాటక ప్రభుత్వ అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ కాండ్రే, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. కొలనుపాక ప్రాంతాన్ని, ఈ ఆలయాలను కూడా అభివృద్ధి చేస్తామని, ఇక్కడ ఆలయాలు అభివృద్ధి జరిగితే స్థానిక ప్రజలకు ఉపాధి కలుగుతుందని ఆ దేవుడి ఆశీర్వాదం ఉంటుందని బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమాల అశోక్, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం, పెరపు



రాములు, కళ్లేపల్లి శ్రీశైలం, కమ్మంపల్లి శ్రీరాములు, జహంగీర్, కర్రే అజయ్, పర్రె రమేష్, కండ్రాజ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు కుర్రా విష్ణు

### అందరి గుండెల్లో నిలిపోతారు..బిఆర్ఎస్ పార్టీకి..,పట్టణ ప్రజలకు అయన సేవలు స్ఫూర్తిదాయం

### శాసనమండలి చైర్మన్ గుత్తా, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

**మిర్యాలగూడ, జనవరి 7 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు) చిరస్మరణీయుడని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు అన్నారు. అదివారం నందిపహాడ్ టిఎన్‌అర్‌గార్డెన్స్‌లో జరిగిన విష్ణు సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడుతూ బిఅర్ఎస్ పార్టీకి, పట్టణ ప్రజలకు విష్ణు అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రజల గుండెల్లో అయన చిరస్థాయిగా నిలిచిపోతారని, అయన మృతి బిఅర్ఎస్ పార్టీకి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ జడ్‌పిచైర్మన్ సిడి రవికుమార్, మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, ఎన్‌బిఅర్‌ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మండల సర్పంచుల అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), పట్టణ కార్మికశాఖ అధ్యక్షులు అయిల వెంకన్నగౌడ్, వింజం శ్రీధర్, చౌగాని బిక్షంగౌడ్, సుంకరబోయిన అజయ్‌యాదవ్, మంగ్యానాయక్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, సాధినేని శ్రీనివాస్‌రావు, ఎస్‌సి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాడ్గుల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, విష్ణు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనకు భారీ దరఖాస్తులు: మిర్యాలగూడ ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

**మిర్యాలగూడ రూరల్,జనవరి 7 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళిక అమలులో భాగంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి మండలంలోని భారీ స్పందన లభించింది. గత నెల 28 నుండి ఈనెల 6 వరకు మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయతీలలో ప్రజా పాలన మండల ప్రత్యేకాధికారి జూలకంటి వెం కట్‌రెడ్డి అధ్వర్యంలో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, తహశీల్దార్ హరిబాబు, ఎంపిఓ వీరారెడ్డి, మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, అర్‌డబ్ల్యూఎస్ ఎఇ మౌనిక టీం లీడర్ల పర్యవేక్షణలో ఏర్పాటు అయిన అధికారుల బృందాలు అయా గ్రామ సర్పంచుల అధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించినట్లు తెలిపారు. గ్రామసభల విజయవంతంతో పాటు గ్రామసభలో పాల్గొనే లబ్దిదారులకు ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా పంచాయతీ కార్యదర్శుల స్వీయ పర్యవేక్షణలో మౌళిక సదుపాయాల కల్పన ఏర్పాట్లు చేసినట్లు ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తం పేరుతో అమలు చేస్తున్న అరు గ్యారెంటిలలో మహాలక్ష్మి,గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాలలో అర్హులైన లబ్దిదారులను దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. మండలంలోని అయా గ్రామ పం చాయతీలలో ప్రభుత్వం నిర్ధేశించిన 17,392 ఇండ్లుకు గాను ఐదు పథకాలలో లబ్ధిపొందేందుకు 21,805 దరఖాస్తులతో పాటు 2038 రేషన్‌కార్డుల దరఖాస్తులను కలుపుకొని 23843 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అయా దరఖాస్తులను టీమ్ లీడర్ల అధ్వర్యంలోని గ్రామాల వారీగా అంతర్జాలలో నిక్షిప్తపక్రియ వేగవంతంగా జరుగుతున్నట్లు తెలిపారు. వాటికిలో అదివారం నాటికి 2796 దరఖాస్తులను పూర్తి చేసినట్లు తెలిపారు.

# మార్తన్ రన్‌లో ప్రతిభ చాటిన మండల వాసులు

**వలిగొండ, ప్రభాతవార్త :**



రాచకొండ ఇన్‌స్టిట్యూట్ టీం మెజిపల్లి హైద్రాబాద్ కోచ్ ప్రభా కర్ ఆధ్వర్యంలో మార్తన్ రన్ 2024 వోవోఆర్‌ఆర్ సర్వీస్ రోడ్డు (ఘట్‌కేసర్) నుండి హయ త్‌నగర్ వరకు నిర్వహించిన రన్‌లో మండలంలోని పొద్దుటూ రుకు చెందిన ఐసీసీసీ కా ర్యాలయంలో సీఐగా విధులు నిర్వహిస్తున్న దుబ్బ కిషన్ 42.1 కిలోమీటర్ల దూరాన్ని 4 గంటల 22 నిమిషాలలో పూర్తి చేశారు. అదేవిధంగా మల్లెపల్లి గ్రామానికి చెందిన రేగు శ్రీశైలం 42.2 కి.మీ, నాగారం గ్రామానికి చెందిన కట్ట శేఖర్ 21.2 కి.మీ మార్తాన్ రన్‌ను పూర్తి చేయగా వారిని అధికారులు, స్నేహితులు, మండల ప్రముఖులు అభినందించారు.

# దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను ఆదివారం మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడు తూ.. ఆన్లైన్ నమోదు ప్రక్ర ియను తప్పులు లేకుండా సమగ్రంగా నిర్వహి ంచాలని ఆపరేటర్లకు సూచించారు. మండలంలోని 31 గ్రామపంచాయతీల్లో ప్రజాపాలనలో సుమారు 12వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి శ్రీరాముడి అక్షింతల పంపిణీ

**ఆలేరు ప్రభాతవార్త:**



ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్ పేటలో శ్రీరాముని రామ జన్మభూమి అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలతో కాలనీలలో సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా రామ భక్తులు మాట్లాడుతూ.. శ్రీరాముని అక్షింతలను ఇంటింటికి పంచడం ప్రజలు చేసుకున్న పెద్ద పుణ్యమని అన్నారు. అయోధ్యలో శ్రీరాముడి గుడి నిర్మాణం ఈ జన్మలో చూసే భాగ్యం కలగడం సంతోషకరమన్నారు. ప్రజల రాముడి యొక్క జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగడం వల్ల మేలు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, కుండే సంపత్, కుళ్ళ సిద్ధులు, శ్రీశైలం, వస్పరి బాలయ్య, స్వామి, బీదని కొమురయ్య, వట్టిపల్లి శ్రీనివాస్, కుళ్ళ వెంకటేష్, వస్పరి సత్తిష్, పల్లె మహేష్, చిన్నం వెంకటేష్, హరి కృష్ణ, దొంతుల రాము, సంగి నాగరాజు, కుళ్ళ ధీరజ్, వస్పరి భాను, జెట్ట పవన్, మధు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**ఆలేరు ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణ కేంద్రంలోని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం దినేష్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు పరిచయాలు చేసుకొని చిన్ననాటి పాత జ్ఞాపకాలు నెమ్మరి వేసుకున్నారు. అనంతరం చదువు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హరగోపాల్ బాబురావు, హనుమంత్ రెడ్డి రమాదేవి, పగడాల శ్రీనివాస్, కూళ్ల సిద్ధులు, బీజని బాలరాజు, సుధారాణి, క్రాతి, సాగర్ దూడల, ప్రవీణ్, జూకంటి సిద్ధులు, ఇక్కిరి శ్రీనివాస్, బబ్బురి కృష్ణ, ఎండి మహబూబ్ కుమార్, లక్కాకుల శీను, అంబాల మహేందర్, లక్ష్మీనారాయణ, ప్రశాంత్, భాస్కర్, రాజు, భవిత, వసంత, అమరావతి, సుధాకర్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

# మచ్చ ప్రభాకర్‌కు ఆత్మకూరు పద్మశాలి సంఘం శ్రద్ధంజలి

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**



ఆదివారం తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్ మరణించగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆత్మకూర్(ఎం) పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుల్తాన్ పురు షోత్తం, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎలగందుల మహేష్, ఆత్మకూర్ పట్టణ పద్మశాలి సం ఘం అధ్యక్షుడు నోముల యాదగిరి, గౌరవ అధ్యక్షులు డాక్టర్ వంగ శ్రీనివాస్, కోశాధికారి సాయిని శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు ఎలగందుల శ్రీనివాస్, బొజ్జ వెంకటేశం, ఎలగందుల దత్తాత్రే, రచ్చ జ్ఞానేశ్వర్, పెంట శాంతమ్మ, సుల్తాన్ ధనలక్ష్మిలు పాల్గొన్నారు.

## అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా నగర సంకీర్తన



రాజాపేట ప్రభాతవార్త:

అయోధ్యలో ఈనెల 22వ తేదీన శ్రీరాముని విగ్రహా ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రాజాపేట మండల కేంద్రంలో ఆదివారం నగర సంకీర్తన నిర్వహించారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా రాజాపేటలో ప్రధాన వీధుల గుండా శ్రీరామ జయ రామ జయ జయ రామ అంటూ నగర సంకీర్తన చేపట్టారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి సంకీర్తన చేపట్టారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి సంకీర్తన ప్రారంభమైంది. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కటకం లక్ష్మణ్, బల్ల దామోదర్, ఆడెపు శేఖర్, నాల్ల శేఖర్, బెజగం చంద్రశేఖర్, నంగునూరు రాజు, నంగునూరు సోమయ్య, పెద్ది సంతోష్, కూనూరు బిక్షపతి, ఉప్పల రమేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా రాజాపేటలోని ఆలయాల్లో శ్రీరామ నామ సంకీర్తనతో పూజలు చేశారు.

## ప్రజల సౌకర్యార్థం ర్యాంపుల నిర్మాణం: విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పట్టణంలోని గాంధీనగర్ నుండి యదగిరిపల్లి వరకు ఉన్న హైవే రోడ్డు నుండి ప్రజల ప్రయాణానికి అనువుగా ఉండటం కోసం ర్యాంపుల నిర్మాణానికి ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. ఈ మూడు ర్యాంపుల వల్ల యాదగిరిపల్లి, వంగపల్లి, గాంధీ నగర్, మల్లాపూర్, బీసీ కాలనీకి వెళ్లే ప్రజలకు సౌకర్యంగా ఉండటం కోసం ఈ ర్యాంపుల నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. అనంతరం యాదాద్రి ఆలయ అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన నూతన నిర్మాణ వ్యాపార సముదాయాలను సందర్శించారు. అనాలోచితంగా ఈ రోడ్డు నిర్మించడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, ర్యాంపుల నిర్మాణం చేపట్టడంతో ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు కూడా ఈ ర్యాంపుల వల్ల రోడ్డు దిగి వెళ్ళటానికి సౌకర్యంగా ఉంటుందని బీర్ల ఐలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్ సుధా హేమెందర్ గౌడ్, వైస్ చైర్మన్ కాటం రాజు, కౌన్సిలర్లు సీస విజయలక్ష్మి కృష్ణ, ముఖ్యర్ల మల్లేష్, బిట్టు హరీష్, భరత్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు బంధారపు బిక్షపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, అధికారులు ఆర్ అండ్ బీ ఈఈ శంకరయ్య, జేఈలు భరత్, కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫిషరీస్ సొసైటీ యాదాద్రి జిల్లా కన్వీనర్‌గా కోమటి మత్స్యగిరి ముదిరాజ్

మోత్కూర్ ప్రభాతవార్త:




ఆదివారం హైదరాబాద్ రెడ్ హిల్స్‌లో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో తెలంగాణ ఫిషరీస్ సొసైటీ ఆవిర్భావ సభ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ అధ్యక్షతన జరిగింది. మత్స్య రంగంలో తీసుకురావాల్సిన మార్పులు, మత్స్యకారుల చైతన్యం కోసం రాజకీయాలకు అతీతంగా ఏర్పాటు చేసిన తెలంగాణ ఫిషరీస్ సొసైటీ 33 జిల్లా కన్వీనర్లకు పిట్టల రవీందర్ నియామక ఉత్తర్వులు అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్‌గా మోత్కూర్ మత్స్య పారిశ్రామిక సొసైటీ ప్రధాన కార్యదర్శి కోమటి మత్స్యగిరి ముదిరాజ్‌ని నియమిస్తూ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా కోమటి మత్స్యగిరి మాట్లాడుతూ.. త్వరలోనే జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన కమిటీల ఏర్పాటు, మహిళా సొసైటీల ఏర్పాటులో తన వంతు కృషి చేస్తానని, తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను పూర్తి స్థాయిలో నెరవేరుస్తానని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్, సొసైటీ ప్రధాన కార్యదర్శి ఈటల వెంకటేశ్వర్లుకు కోమటి మత్స్యగిరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీపీఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

### -సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి

మోత్కూర్ ప్రభాతవార్త:



ఈనెల 9, 10 తేదీలలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జరిగే సీపీఎం పార్టీ జిల్లా స్థాయి నాయకత్వ, శిక్షణ తరగతులను జయప్రదం చెయ్యాలని, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి ప్రకటన ద్వారా కోరారు. ఆయన మోత్కూరులో ప్రతికాప్రతినిధులతో మాట్లాడుతూ.. రెండు రోజులు జరిగే ఈ శిక్షణా తరగతుల్లో, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమీక్ష, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించటంతో పాటు, ప్రస్తుత రాజకీయ పరిణామాల్లో, వస్తున్న మార్పులకు అనుగుణంగా పార్టీ నాయకత్వంలో రాజకీయ, సైదాంతిక, స్థాయిని నిర్మాణ పని పద్ధతులను మెరుగు పరిచే విధంగా, భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించటం జరుగుతుందని తెలిపారు. నిర్ణయించిన డెలిగేట్స్ సకాలంలో హాజరు కావాలని కోరారు.




## అంత్యక్రియల ఖర్చులకు ఆర్థిక సహాయం

వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన వట్టిపల్లి నర్సింహ్మా అనారోగ్యంతో మృతిచెందగా ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ జంగారెడ్డి సౌజన్యంతో అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని గ్రామపెద్దలు మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు.

## యాదగిరీషుని సేవలో ప్రముఖులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. కర్ణాటక మెడికల్ ఎడ్యుకేషన్, స్కిల్ డెవెలప్‌మెంట్ మంత్రి శరణ్‌ప్రకాష్ పాటిల్ దర్శించుకోగా, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, డ్రగ్స్ కంట్రోల్ డీఐజీ వీ.బీ.కమలాసన్‌రెడ్డిలు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు యాదగిరిశ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి క్షేత్ర ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం వేదశీర్వచనం అందజేశారు. దేవస్థాన అధికారులు శాలువాలతో సత్కరించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని వితరణ గావించారు.

## అయోధ్య రామయ్య అక్షింతల వితరణ

వలిగొండ, ప్రభాతవార్త :



అయోధ్య రామాలయంలో శ్రీరామచంద్రమూర్తి ప్రాణప్రతిష్ట ప్రసాదంగా దేశంలోని ప్రతి ఇంటింటికి అక్షింతలు వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఆదివారం వలిగొండ మండలం కేంద్రానికి చేరుకోగా స్థానిక సర్పంచ్ బోళ్ళ లలిత శ్రీనివాస్ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దంతూరి సత్తయ్యగౌడ్, సీలోజు శ్రీరాములు, రాచకొండ క్రిష్ణ, బచ్చు శ్రీనివాస్, మారోజు అనిల్‌కుమార్, బుంగమట్ల మహేష్, మైసొల్ల మచ్చగిరి, గోద శ్రీనివాస్, శీల పాండు, అభిరాం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి జనవరి 7 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చకులు శాస్రోక్తం గా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహ మూర్తి,



ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లిఫ్ట్ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి - మంత్రి ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

అలాగే లిఫ్టల వద్ద భద్రత కోసం ఒక సెక్యూరిటి సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. నియోజకవర్గంలో రైతులు తమ సమస్యలపై తెచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ముఖ్యంగా రైతులకు సంబంధిత అధికారులు అందు బాటులో ఉండాలన్నారు. వేములూరు ప్రాజెక్ట్ ఆధునీకరణకు గతంలో రూ.9కోట్లు మంజూరు చేశానని, పెండింగ్ పనులకు త్వరలో నిధులు విడుదలచేసి చివరి భూ ములకు ప్రాజెక్ట్ కింద సాగయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. అలాగే నియోజకవర ్గంలో పెండింగ్‌లోఉన్న, నిర్మాణం అవసరంఉన ్న పంచాయితీ, ఆర్‌అండ్‌బి రహదారుల అంచనాలను, అంచనా వ్యయం రూపొందించి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టే విధంగా అధికారులు సహకరించాలన్నారు. రైతు సంఘాల నిర్వహణ లోఉన్న లిఫ్టల యాజమాన్యం విషయంలో రాజకీయాలకు అతీతంగా ముందుకు వెళదామని అధికారులను, రైతులకు తెలిపారు. 3,200 ఎకరా ల కోసం రూ.41కోట్ల అంచనాతో ఒక లిఫ్ట్, బెట్టె తండా లిఫ్ట్ 2వేల ఎకరాల కోసం రూ.38కోట్లు ఖర ్చవుతుందని అంచనా వేశారు. పూర్తిస్థాయిలో ఈ లిఫ్టల ఏర్పా టు కోసం అధికారులు పూర్తిస్థాయి అంచనాలతో తిరిగి రావాలని సూచించారు. అలాగే రెండు నియోజకవర్గాలలో చెరువుల ఆధునీకీకరణతోపాటు హుజూర్‌నగర్ పట్టణంలోని ఊరచెరువు, ట్యాంక్‌బండ్



నిర్మాణం విషయంలో ఎంత వరకు అభివృద్ధి పనులు జరిగాయి, తిరిగి ఎంత అభివృద్ధి జరగాలి అనే సమగ్ర సమాచారంతో అధికారులు రావాలని సూచించారు. ముఖ్యంగా కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో పంచాయితీరాజ్, ఆర్‌అండ్‌బి, ఐడిసి శాఖల అధికారులు నియోజకవర్గంలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి అంచనా వ్యయంతో కూడిన పూర్తిస్థాయిలో సమాచారాన్ని రూపొందించుకొని ఈనెల 15న జరిగే సమీక్ష సమావేశంలో తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# వంద పడకల ఆస్పత్రిని త్వరిత గతిన పూర్తి చేసి మెరుగైన వైద్యం అందిస్తాం : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి





**చౌటుప్పల్, జనవరి 7 ప్రభాతవార్త :** చౌటుప్పల్‌లో నిర్మిస్తున్న వంద పడకల ఆస్పత్రిని త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి తీసుకరావడం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఆస్పత్రి నిర్మాణ స్థలాన్ని ఆయన సందర్శించి అధికారులతో సమీక్షించారు. ఆస్పత్రిలో రోగులతో ముచ్చటించారు. వారికి అందుతున్న వైద్యం, వసతి తదిరతాలను వైద్యులు, రోగుల నుంచి తెలుసుకున్నారు. ఆస ్పత్రి నిర్మాణంపై ఇంజనీర్లు, వైద్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతడుతూ ప్రస్తుతం ఉన్న ఆస్పత్రిలో పేదలకు ఉచిత వైద్యం అందించాలంటే డాక్టర్లు సరిగ్గా అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలన్నారు. సాధారణ కాన్పులు అయ్యేలా వైద్యం అందించాలని, పేషెంట్లను ప్రైవేటు ఆస్పత్రులకు పంపిస్తున్నారని, ప్రభుత్వ వైద్యుల ధోరణి మార్చుకోవాలని ఆస్ప త్రి సూపరిండెంట్‌కు తెలిపారు. పేద ప్రజలను దోపిడి చేస్తే ఏ ఒక్క ప్రైవేటు ఆస్పత్రిని వదిలిపెట్టమన్నారు. పేదలకు ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందేలా చూస్తామన్నారు. పదిహేను రోజుల తర్వాత మళ్లీ వస్తా.. నూతనంగా కట్టే భవనంలో కూడా పలు సమస్యలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా పారి ్కంగ్ సౌకర్యం లేదన్నారు. జాతీయ రహదారిపై ఉండటం ద్వారా పేదలకు అన్ని రకాలుగా ఉపయోగపడేలా మరో భవనం కట్టిస్తామన్నారు. పేదలు చౌటుప్పల్ ఆస్పత్రికి వస్తే 99 శాతం ఇక్కడే పూర్తయ్యేలా చేస్తామన్నారు. పేదల ఆరోగ్య విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అనంతరం పిల్లాయిపల్లి కాలువను సందర్శించి రైతులతో సమీక్షించారు. పూర్తి స్థాయిలో రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం కనీసం లైనింగ్ పూర్తి చేయలేదన్నారు. గుర్రపు డెక్కను తొలగించకపోవడం ద్వారా రైతులు చాలా రకాల ఇబ ్బంది పడుతున్నారన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో పిల్లాయిపల్లి కాలువ ద్వారా కేవలం కాంట్రాక్టర్లకు లాభం జరిగిందన్నారు. కనీసం సిమెంట్ పనులను కూడా చేయలేదన్నారు. ఈ విషయంపై జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, రానున్న రోజుల్లో పిల్లాయిపల్లి, బునాదిగాని కాల్వ ద్వారా పూర్తి స్థాయిలో రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. కాళేశ్వరం ద్వారా బస్వాపురం ప్రాజెక్టు ద్వారా మంచినీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఫార్మా కంపెనీల యాజమానులకు ఉద్యోగులకు ఒక్కటే విషయం చెబుతున్నా ఈ ప్రాంత ప్రజలు, రైతులతో చెలగాటమాడం సరికాదన్నారు. ఫార్మా కంపెనీలు బోర్ల ద్వారా విష ద్రవాలను భూముల్లోకి పంపిస్తున్నారని, దీని ద్వారా నీరు భూమి, వాయు కాలుష్యాలు అవుతున్నాయన్నారు. ఇప్పటికైనా ఫార్మా కంపెనీ యజమానుల ధోరణి మార్చుకోవాలన్నారు. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో బెల్టు షాపులను మూసివేయిస్తామన్నారు. బెల్టు షాపుల ద్వారా యువత పిల్లాల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. ఎకై ్సజ్ అధికారులు బెల్టు షాపులను నిర్మూలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, బొబ్బిళ్ల మురళి, వైద్యులు అలివేలు, డా॥కాంటం రాజు, బక్క శ్రీనాథ్ తదితరులున్నారు.

# అయోధ్య అక్షింతల కళాశాలకు శాస్రోక్తంగా పూజలు

## రామనామంతో హోరెత్తిన కట్టంగూర్‌శోభాయాత్రగా తరలి ఆలయాలకు కలశాల అందజేత?



**కట్టంగూర్, జనవరి 7,ప్రభాతవార్త**


దశాబ్దాల దేశంలోని హిందువుల కలసాకారం అవుతూ అయోధ్యలో భవ్య రామ మందిర అద్భుత ఆరంభ ఘట్టం అతిత్వరలో ఆవిష్కృతం కానుంది. అయోధ్యలో రామమందిరం అంటేనే పులకించిపోయే భక్తజనం జనవరి 22న అయోధ్య నూతన మందిరంలో...బాల రాముడి విగ్రహ ప్రతిష్టాపన మహా అద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు వేయి కనులతో ఎదురుచూస్తున్న సందర్భం. అయోధ్య రామ మందిర ప్రతిష్టాపన మహోత్స వాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా శ్రీరామ వేడుకను జరిపించాలని సంకల్పించిన శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ అందులో భాగంగా రామ మందిరం ప్రారంభ సందర్భంగా జగదభిరాముడికి పూజలు చేసిన అక్షింతలను దేశవ్యాప్తంగా అన్ని దేవాలయాలకు కలశాలలో పంపి ఆలయాల ద్వారా ప్రతి ఇంటికి శ్రీరాముని ఆశీర్వచనంగా శ్రీరామ అక్షింతలను పంపిణీ చేస్తోంది. ఈకార్యక్రమంలో భాగంగా జిల్లాలోని సుప్రసిద్ధ శ్రీలక్ష్మి నారాయణస్వామి వారి ఆలయంగా ప్రసిద్ధిగాంచిన మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి నారాయణస్వామి వారి ఆలయానికి పంపిన శ్రీరామ అక్షింతలకు పవిత్ర ధనుర్మాస ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ప్రతి ఏకాదశి సందర్భం గా ఆలయంలో నిర్వహించే శ్రీలక్ష్మినారాయణ స్వామి వారి వార్షిక యజ్ఞంలో భాగంగా 14వ మహా యజ్ఞ కార్యక్రమాన్ని ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో శాస్రోకంగా జరిపించారు. అనంతరం అయోధ్య రామ అక్షింతల కళాశాలకు వందలాదిమంది భక్తుల రామనామస్మరణలు, వేదమంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. జైశ్రీరామ్... జై జై శ్రీరామ్ అంటూ భక్తుల జయ జయ ధ్వనాల మధ్య కలశాల పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని తోరణాలతో అందంగా అలం కరించారు. అనంతరం భక్తులు శ్రీరామ అక్షింతల కలశాలను నెత్తినెత్తుకొని తమ జన్మ ధన్యమైనట్లుగా పులకరించి భక్తి పారవశ్యంతో అయోధ్య రామయ్య కు జై అంటూ గ్రామంలో సీతారాముల విగ్రహాలు, కలశాలతో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో ఎదురేగి కళాశాలకు స్వాగతించారు. లక్ష్మి నారాయణ స్వామి ఆలయం వద్ద నుండి కాషాయ జెండాలు చేభూని రామనామం జపిస్తూ మంగళ వాయిద్యాలతో గ్రామంలోని ఆలయా లన్నింటికి వెళ్లి అక్షిత కలశాలను పూజారులకు అందించారు. తొలుత అయ్యప్ప స్వామి ఆలయానికి, ఆ తర్వాత రాంనగర్ లోని రామా లయానికి, అనంతరం ఉమా నాగలింగేశ్వర స్వామి ఆలయానికి శోభాయాత్రగా వెళ్లి అక్షింతలను అందజేశారు. తిరిగి లక్ష్మినారాయణ ఆలయం వద్దకు చేరుకొని కళాశాల కోసం వచ్చిన పరిసర గ్రామాల ఆలయాల వారికి అక్షింతలను అందించారు. అనంతరం భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి చేరుకొని శ్రీరామ అక్షింతలను పవిత్రంగా భావించి స్వీకరించారు. ఇట్టి అక్షింతలను ఈనెల 22వ తేదీ వరకు ఇళ్లలోని పూజా మందిరాల్లో ఉంచి అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన అనంతరం తోచినట్లుగా వినియోగించుకోవచ్చునని ఆలయ పూజారి శ్రీనివాస శర్మ తెలిపారు. రామ మందిర ప్రారంభ సందర్భంగా ఈ నెల 22న ఆలయం లో పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమాల్లో శివాలయం పూజారి పెండ్యాల శివప్రసాద్‌శర్మ, అయ్యప్ప ఆలయ పూజారి కొటారు సత్య నారాయణశర్మ, భక్తులు కోమటి భాస్కర్, కాపుగంటి గోపి, మీలా వేణుమాధవ్ , ఇల్లందుల రామ్మూర్తి, పెద్ది బాలనర్సింహ, రెడ్డిపల్లి సైదులు, పోగుల చంద్రయ్య, ఒరుగంటి హరిబాబు, రమేష్ గుప్తా, శివాలయం చైర్మన్ యర్కల శ్రీను, బండారు అరుణ్‌గుప్తా, గుండు వెంకన్న, బోల్లెద్దు నరసింహ, పెద్ది బిక్షం, అంతటి సతీష్, పోగుల నగేష్, అయితగోని లక్ష్మినారాయణ, బత్తిని మహేష్, బొడ్డుపల్లి మహేష్, సిద్ధగోని మల్లికార్జున్, మాధగోని రామకృష్ణ, మహిళా భక్తులు ఇల్లందుల సంధ్య, కొత్త శోభ, బండారు నాగమ్మ, కొంపెల్లి మంగమ్మ, గుండు స్వరూప, మూడుదుడ్ల అండాలు, పోగుల పూలమ్మ, పబ్బతి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 7 ప్రభాతవార్త

రాష్ట్ర కార్మికశాఖ సౌజన్యంతో సిఎస్‌సి హెల్త్ కేర్ జిల్లా కోఆర్డినేటర్ జెల్లా తారక్ ఆధ్వర య్యంలో క్యాంప్ కోఆర్డినేటర్స్ ఎం.శ్రీనివాస్, బి.రాకేష్, సిబ్బందిచే భవన నిర్మాణ కారి ్మకులకు ఉచిత వైద్య పరీక్షలు భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షతన ఆదివారం పట్టణంలోని టౌన్‌హాల్‌లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు షేక్ సైదా, ఆర్ఎంపి, పిఎంపి నియోజకవర ్గ అధ్యక్షుడు ఎస్‌కె .మనూ ్ర్‌అలీలు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సం ఘం నుండి లేబర్‌కార్డ్ పొందిన కార్మికులందరు 100కిపైగా ఉచితంగా చేసుకోవచ్చున్నారు. షుగర్, కిడ్నీ, లివర్, బ్లడ్ గ్రూపింగ్, ఎలర్జ ీ, గుండె పరీక్ష, థైరాయిడ్, మల, మూత్రవంటి పరీక్షలుఎన్నో చేసుకొని వైద్యసహాయం పొందవచ్చున్నారు. ఈ అవకాశాన్ని లేబర్‌కార్డు కలిగిన కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లేబర్‌కార్డ్ పోగొట్టుకొని ఉన్న కార్మికులకు కూడా వైద్యసేవలు పొందవచ్చున్నారు. అలాగే లేబర్‌కార్డ్ ఇన్సూ రెన్స్ రీవెరిఫికేషన్ చేయించుకోవాలని కోరారు. ఈ సంద ర్భంగా 300మంది కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



భవన నిర్మాణ కార్మికసంఘం గౌరవఅధ్యక్షులు బంక శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి వినాయకరావు, బి.ఎల్లయ్య, పల్లపు వెంకటేశ్వర్లు, మన్నెం సైదులు, నరేష్, వైద్య టెక్నిషియన్ సిబ్బంది ప్రశాంత్, భరత్, జి.నవీన్, డి.వినయ్, జె.నవీన్,కార్ి ్తక్, గణేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# బూరుగడ్డ దేవాలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 7 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డలోగల ఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారి ఉత్స వమూర్తికి పంచామృతాభిషేకములు, తదుపరి సేవాకాలం, 21వ పాశురపఠనములు, తాత్పర్యంతోపాటు సహస్రనామ ఫలపుష్పార్చన కార ్యక్రమం రంగ రంగ వైభవంగా జరిపారు. మంగళశాసనం, తీర్ధప్రసాద వినియోగం చేశారు. తదుపరి హైద్రాబాద్‌కు చెందిన కొల్లూరి సుబ్రహ్మణ ్యం ఉష హైమావతి కుటుంబసభ్యులు ఆలయంలో అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి. లక్ష్మణ్‌రావు, చైర్మన్ గుండు సైదులు, సురభి కుశేల్, ఆలయ అర ్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, శ్రీనివాసాచార్యులు, మంత్రి ప్రగడ వంశీశరత్ నాగసుష్మ దంపతులు, మంత్రి ప్రగడ రమేష్ లీలావతి, మంత్రి ప్రగడ వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, ప్రసాద్, దాసా శ్రీనివాసరావు, కేసరి దేవే ంద్రాచారి, పి.వెంకటేశ్వర్లు, వీరేవల్లి రామారావు, రాగం లింగయ్య,



యరగాని పూర్ణ, చిమట సోమలింగం, ఆలయసిబ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని ఉపేందర్ తదితర సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు,భక్తురాళ్లు పాల్గొన్నారు.

## కన్నులపండువగా ఏకాదశి ఉత్సవం

మేళ్లచెరువు జనవరి 7 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదాభూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామిఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్స వ కార ్యక్రమాల్లో భాగంగా ఏకాదశి సందర్భంగా వ్రతాలు, ఏకాదశి విశేషఅర ్చనలు, పంచామృతఅభిషేకములు, శ్రీవిష్ణుసహస్రనామ,శ్రీసూ ర్యసహస్రనామ స్తోత్రపారాయణములు, అష్టోత్తరశతనామాలతో కుంకుమార్చనలు, సప్తహారతులు, 23వభాగం తిరుప్పావైపాశురపఠనములు, దైవనామస్మరణ భజ నలు, గుడిసేవలు కన్నులపండువగా జరిగాయి. దాసా శంభయ్య భద్రకాళి, సతీష్ పద్మ, వంకాయల గురునాధం కృష్ణకుమారి, మారం వంశీ శృతి, విడాల సుధీర్, హిందుభార్గవి, సంకూరి వెంకటేశ్వర్లు అనిత దంపతులు పీటలపై ఆశీనులై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార ్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,



నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చురుకుగా సాగుతున్న అయ్యప్పస్వామి దేవాలయం నిర్మాణం

నేరేడుచర్లటౌన్ జనవరి 7 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని శ్రీవిజయదుర్గ ఆలయం సమీపంలో అయ్యప్పస్వామి దేవాలయం నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతునా ్నయి. నేరేడుచర్లలో అయ ్యప్పస్వామి దేవాలయం లేకపోవడంతో అయ్యప్ప మాలధారణ వేసుకున్న స్వాములు ఇబ్బందులు పడుతుండగా స్థానిక ప్రముఖ వ్యాపారవేత ్త కొణతం కృష్ణా ్రెడ్డి సంధ్య దంపతులు సుమారు 20కుంటల స్థలాన్ని విరాళంగా ఇవ్వగా స్థానిక దాతల సహకారంతో విరాళాలు సేకరించి సుమారు రూ.కోటి పైగా వ్యయంతో ఆలయ నిర్మాణం చేపట్టారు. అయ్యప్పస్వామి ఆలయంతోపాటు ఆవరణలో వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వామి, మాలికాపు రత్తమ్మ ఆలయాల నిర్మాణం కూడా చేపట్టారు. పనులు వేగవంతంగా జరుగుతూ దాదాపు ఆలయ నిరా ్మణాలు పూర్తికావచా ్చయి. అయ్యప్పస్వామి దేవాలయం నిర్మాణం పూర్తయి విగ్రహప్రతిష్టతో నేరేడు చర్ల పట్టణ, మండల పరిసర ప్రాంతాలలో ప్రతి సంవత్స రం అయ్యప్పమాలధారణ ధరిస్తున్న వేలాదిమంది భక్తులకు ఆలయం అందుబాటులోకి రానుంది. ఇప్పటికే నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో అన్నపూర్ణ విశ్వేశ్వరాలయం, శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీవిజయదుర్గ ఆలయాలు నిర్మించగా ప్రస్తుతంఅయ ్యప్పస్వామి దేవాలయం, శ్రీకోదండ రామాలయం నిర్మాణాలు జరుగుతుండటంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.






## వీరబ్రహ్మేంద్రస్వామి జెండా పండుగ

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 7 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామంలో త్వరలో నిర్మాణం చేపట్టబోయే శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నిర్మాణానికి అందరి సహాయ సహకారాలు కోరుతూ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బ్రహ ్మంగారి జెండా పండుగ వేద బ్రాహ్మణులచే పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ెద్దలు గుడి నిర్మాణమునకు శాఖ ఆర్ధికంగా సహకరిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణసం ఘంనాయకులు దేవరకొండ శంభయ ్య, సోమవరపు వెంకటాచారి, ధర్మోరి బాబు, పిచ్చయ్య , లక్ష్మినర్స య్య, విశ్వరూపాచారి, పరిపూర్ణాచారి, ఓంకారాచారి, చేపూరి బాబు, నాగయ్య, శ్రీనివాసాచారి, గ్రామపెద్దలు, మాజీ జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మన్ గుజ్జ ుల నారపరెడ్డి దంపతులు, మాజీ సర్పంచ్ చక్కెర వీరారెడ్డి, ఎంపిటిసిముడెం గోపిరెడ్డి, సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రెక్కల చిన శంభిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్ల సమావేశం

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 7 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలో ఉన్న భారత జీవిత బీమాసంస్థ ఏజెంట్ల సమావేశం ఆదివారం హుజూర్‌నగర్ బ్రాంచ్ ఆఫీస్‌లో జరిగింది. ఈ కార్య క్రమానికి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ భానుకుమార్, ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు విజయ్‌శంకర్, కన్నయ్య, డెవలప్‌మెంట్ అధికారులు అన్నెం అంజిరెడ్డి, వీరస్వామి తది తరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యుఎస్‌ఏ మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్‌కు ఎంపికైన పలువురు ఏజెంట్లను ఈ సందర్భంగా సన్మానించారు.

## సంక్రాంతి నాడు పేదలకు బట్టల పంపిణీ

మంథని - ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని పలువరి సహ కారంతో పేదలకు బట్టల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు విద్యార్తి యువత అద్యక్షుడు కొండేల మారుతి తెలిపారు. శనివారం విద్యార్థి యువత కార్యాలయంలో పేదలకు బట్టల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి జ్యోతిప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిజరు ్వబ్యాంకు మాజీ అసిసె ్టంట్ మేనేజర్ తాటి కళాధర్ ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. సం క్రాంతి పండుగ సందర్భంగా పేదలకు బట్ట లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని దీనికి దాతలు సహకరించాలని ఆయన కోరారు. దాతలు ముందుగా వారి పేర్లనునమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర ్భంగా రిజర్వుబ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ తాటి కళాధర్‌ను పలువురు సన్మినించారు. ఈ కార్యక్రమలో బిజెపి నాయకుడు కొండపాక సత ్య ప్రకాశ్, సామాజికవేత్త రామడుగు మారుతీరావు, తాటి బుచ్చన్నగౌడ్, గాయకుడు చినబాబు,షరీఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రంభపురి జగద్గురువుల 68వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీర్ల ఐలయ్య

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు పట్టణ కేంద్రంలో కొలనుపాక గ్రామంలో శ్రీమద్ రంభాపురి జగద్గురువుల 68వ జన్మదినోత్సవ వేడుకలు పురస్కరించుకొని, ఆదివారం కర్ణాటక ప్రభుత్వ అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ కాండ్రే, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. కొలనుపాక ప్రాంతాన్ని, ఈ ఆలయాలను కూడా అభివృద్ధి చేస్తామని, ఇక్కడ ఆలయాలు అభివృద్ధి జరిగితే స్థానిక ప్రజలకు ఉపాధి కలుగుతుందని ఆ దేవుడి ఆశీర్వాదం ఉంటుందని బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమాల అశోక్, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం, పెరపు



రాములు, కళ్లేపల్లి శ్రీశైలం, కమ్మంపల్లి శ్రీరాములు, జహంగీర్, కర్రే అజయ్, పర్రె రమేష్, కంద్రాజ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు కుర్రా విష్ణు

### అందరి గుండెల్లో నిలిపోతారు..బిఅర్ఎస్ పార్టీకి..,పట్టణ ప్రజలకు అయన సేవలు స్ఫూర్తిదాయం

### శాసనమండలి చైర్మన్ గుత్తా, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, జనవరి 7 ప్రభాతవార్త

మిర్యాలగూడ మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు) చిరస్మరణీయుడని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు అన్నారు. అదివారం నందిపహాడ్ టిఎన్‌అర్‌గార్డెన్స్‌లో జరిగిన విష్ణు సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడుతూ బిఅర్ఎస్ పార్టీకి, పట్టణ ప్రజలకు విష్ణు అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రజల గుండెల్లో అయన చిరస్థాయిగా నిలిచిపోతారని, అయన మృతి బిఅర్ఎస్ పార్టీకి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ జడ్‌పిచైర్మన్ సిడి రవికుమార్, మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, ఎన్‌బిఅర్‌ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మండల సర్పంచుల అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), పట్టణ కార్మికశాఖ అధ్యక్షులు అయిల వెంకన్నగౌడ్, వింజం శ్రీధర్, చౌగాని బిక్షంగౌడ్, సుంకరబోయిన అజయ్‌యాదవ్, మంగ్యానాయక్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, సాధినేని శ్రీనివాస్‌రావు, ఎస్‌సి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాడ్గుల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, విష్ణు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనకు భారీ దరఖాస్తులు: మిర్యాలగూడ ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ రూరల్,జనవరి 7 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళిక అమలులో భాగంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి మండలంలోని భారీ స్పందన లభించింది. గత నెల 28 నుండి ఈనెల 6 వరకు మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయతీలలో ప్రజా పాలన మండల ప్రత్యేకాధికారి జూలకంటి వెం కట్‌రెడ్డి అధ్వర్యంలో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, తహశీల్ధార్ హరిబాబు, ఎంపిఓ వీరారెడ్డి, మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, అర్‌డబ్ల్యూఎస్ ఎఇ మౌనిక టీం లీడర్ల పర్యవేక్షణలో ఏర్పాటు అయిన అధికారుల బృందాలు అయా గ్రామ సర్పంచుల అధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించినట్లు తెలిపారు. గ్రామసభల విజయవంతంతో పాటు గ్రామసభలో పాల్గొనే లబ్దిదారులకు ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా పంచాయతీ కార్యదర్శుల స్వీయ పర్యవేక్షణలో మౌళిక సదుపాయాల కల్పన ఏర్పాట్లు చేసినట్లు ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తం పేరుతో అమలు చేస్తున్న అరు గ్యారెంటిలలో మహాలక్ష్మి,గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాలలో అర్హులైన లబ్దిదారులను దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. మండలంలోని అయా గ్రామ పం చాయతీలలో ప్రభుత్వం నిర్ధేశించిన 17,392 ఇండ్లుకు గాను ఐదు పథకాలలో లబ్ధిపొందేందుకు 21,805 దరఖాస్తులతో పాటు 2038 రేషన్‌కార్డుల దరఖాస్తులను కలుపుకొని 23843 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అయా దరఖాస్తులను టీమ్ లీడర్ల అధ్వర్యంలోని గ్రామాల వారీగా అంతర్జాలలో నిక్షిప్తపక్రియ వేగవంతంగా జరుగుతున్నట్లు తెలిపారు. వాటికిలో అదివారం నాటికి 2796 దరఖాస్తులను పూర్తి చేసినట్లు తెలిపారు.

## మార్తన్ రన్‌లో ప్రతిభ చాటిన మండల వాసులు

వలిగొండ, ప్రభాతవార్త :




రాచకొండ ఇన్‌స్టిట్యూట్ టీం మెజిపల్లి హైద్రాబాద్ కోచ్ ప్రభా కర్ ఆధ్వర్యంలో మార్తన్ రన్ 2024 వోవోఆర్ఆర్ సర్వీస్ రోడ్డు (ఘట్‌కేసర్) నుండి హయ త్‌నగర్ వరకు నిర్వహించిన రన్‌లో మండలంలోని పొద్దుటూరుకు చెందిన ఐసీసీసీ కా ర్యాలయంలో సీఐగా విధులు నిర్వహిస్తున్న దుబ్బ కిషన్ 42.1 కిలోమీటర్ల దూరాన్ని 4 గంటల 22 నిమిషాలలో పూర్తి చేశారు. అదేవిధంగా మల్లెపల్లి గ్రామానికి చెందిన రేగు శ్రీశైలం 42.2 కి.మీ, నాగారం గ్రామానికి చెందిన కట్ట శేఖర్ 21.2 కి.మీ మార్తాన్ రన్‌ను పూర్తి చేయగా వారిని అధికారులు, స్నేహితులు, మండల ప్రముఖులు అభినందించారు.

## దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను ఆదివారం మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడు తూ.. ఆన్లైన్ నమోదు ప్రక్రియను తప్పులు లేకుండా సమగ్రంగా నిర్వహి ంచాలని ఆపరేటర్లకు సూచించారు. మండలంలోని 31 గ్రామపంచాయతీల్లో ప్రజాపాలనలో సుమారు 12వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి శ్రీరాముడి అక్షింతల పంపిణీ

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్ పేటలో శ్రీరాముని రామ జన్మభూమి అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలతో కాలనీలలో సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా రామ భక్తులు మాట్లాడుతూ.. శ్రీరాముని అక్షింతలను ఇంటింటికి పంచడం ప్రజలు చేసుకున్న పెద్ద పుణ్యమని అన్నారు. అయోధ్యలో శ్రీరాముడి గుడి నిర్మాణం ఈ జన్మలో చూసే భాగ్యం కలగడం సంతోషకరమన్నారు. ప్రజల రాముడి యొక్క జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగడం వల్ల మేలు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, కుండే సంపత్, కుళ్ళ సిద్ధులు, శ్రీశైలం, వస్పరి బాలయ్య, స్వామి, బీదని కొమురయ్య, వట్టిపల్లి శ్రీనివాస్, కుళ్ళ వెంకటేష్, వస్పరి సత్తిష్, పల్లె మహేష్, చిన్నం వెంకటేష్, హరి కృష్ణ, దొంతుల రాము, సంగి నాగరాజు, కుళ్ళ ధీరజ్, వస్పరి భాను, జెట్ట పవన్, మధు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలోని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం దినేష్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు పరిచయాలు చేసుకొని చిన్ననాటి పాత జ్ఞాపకాలు నెమ్మరి వేసుకున్నారు. అనంతరం చదువు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హరగోపాల్ బాబురావు, హనుమంత్ రెడ్డి రమాదేవి, పగడాల శ్రీనివాస్, కూళ్ల సిద్ధులు, బీజని బాలరాజు, సుధారాణి, క్రాతి, సాగర్ దూడల, ప్రవీణ్, జూకంటి సిద్ధులు, ఇక్కరి శ్రీనివాస్, బబ్బురి కృష్ణ, ఎండి మహబూబ్ కుమార్, లక్కాకుల శీను, అంబాల మహేందర్, లక్ష్మీనారాయణ, ప్రశాంత్, భాస్కర్, రాజు, భవిత, వసంత, అమరావతి, సుధాకర్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

# మచ్చ ప్రభాకర్‌కు ఆత్మకూరు పద్మశాలి సంఘం శ్రద్ధంజలి

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



ఆదివారం తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్ మరణించగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆత్మకూర్(ఎం) పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుల్తాన్ పురు షోత్తం, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎలగందుల మహేష్, ఆత్మకూర్ పట్టణ పద్మశాలి సం ఘం అధ్యక్షుడు నోముల యాదగిరి, గౌరవ అధ్యక్షులు డాక్టర్ వంగ శ్రీనివాస్, కోశాధికారి సాయిని శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు ఎలగందుల శ్రీనివాస్, బొజ్జ వెంకటేశం, ఎలగందుల దత్తాత్రే, రచ్చ జ్ఞానేశ్వర్, పెంట శాంతమ్మ, సుల్తాన్ ధనలక్ష్మిలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నియోజవకర్గ ఇంచార్జీని మార్చాలి : సర్పంచు శ్రీహరి

**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 7 ప్రభాతవార్త**



మునుగోడు నియోజవకర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని నియమించవద్దని ఆ పార్టీ సీనియర్ నాయకులు నారాయణపురం సర్పంచు సికిలమెట్ల శ్రీహరి అధిష్టానానికి ఓ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇస్తే పార్టీని పటిష్టవంతం చేయడంలో పూర్తిగా విఫలం చెందాడన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయన ప్రవర్తన తీరు, ఒంటెద్దు పోకడలతో పార్టీలోని వేలాది మంది కార్యకర్తలు, నాయకులు అనేక ఇబ్బందులకు గురై ఇతర పార్టీల్లోకి వెళ్లారన్నారు. మండలానికి చెందిన పలువురు బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు గంప గుత్తగా రాజీనామాలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా నియోజవకర్గ ఇంచార్జీగా అడిని నియమిస్తే మరింత పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందన్నారు.

## కన్నుల పండుగగా అయ్యప్ప స్వాముల ఇరుముడి యాత్ర

**బీబీనగర్, జనవరి 7 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో గౌటి గణేష్ గురుస్వామి ఆధ్వర్యంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఇరుముడి యాత్ర ఘనంగా నిర్వహించారు. గత 41 రోజుల పాటు నిష్ఠతో దీక్ష పూర్తి చేసుకుని ఆదివారం శబరిమలై యాత్ర బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు అరిగె సుదర్శన్, ఉప సర్పంచు వెంకటేశం, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులున్నారు.

## మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభం

**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 7 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురం మండల స్థాయి క్రికెట్ ప్రీమియర్ లీగ్-2024ను ఆదివారం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, ఎస్ఐ రాఘవేందర్ గౌడ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్స్ స్పాన్సర్లు ముద్దంగుల నర్సింహా, ఉప్పల లింగస్వామి, నాయకులు మందుగుల బాలక్రిష్ణ, ఏపూరి సతీష్, కొన్‌రెడ్డి నర్సింహా, అంతటి ధన్‌రాజు, భిక్షపతి, కిషన్, జక్కిడి చంద్రారెడ్డి, ఉప్పల కృష్ణ, యాదయ్య, రాములు, రాజు, నాగరాజు, ఆనంద్, సాయి, కిషోర్, భాస్కర్, సంపత్, శ్రీహరి, నవీన్ తదితరులున్నారు.

## నేడు డిండి మండల సర్వసభ్యసమావేశం

**డిండి, జనవరి 7,ప్రభాతవార్త**

డిండి మండల సర్వసభ్య సమావేశం ఈనెల 8వ తేదీన స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి మాధవరం సునీతాజనార్ధన్‌రావు అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఓ డానియేల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి దేవరకొండ ఎమ్మెల్యే, ప్యానల్ స్పీకర్ నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారని తెలిపారు. ఈ సమావేశానికి మండలం లోని ప్రజాప్రతినిధులు, సంబంధితశాఖల అధికారులు పూర్తి నివేదికలతో హాజరుకావాలని కోరారు.

# హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### -ముడిగ వెంకట యాదవ్

**చింతపల్లి ప్రభాతవార్త:**

సమాజంలోని ప్రతి ఒక్కరు హిందూ ధర్మ పరిరక్షణ కృషి చేయాల్సిన అవసరం ఉందని భాజపా సీనియర్ నాయకులు ముడిగ వెంకటయ్య యాదవ్ అన్నారు. చింతపల్లి మండలం గొడకొండ్ల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో అయోధ్య రామమందిరం నుంచి వచ్చిన అక్షింతలను గ్రామంలోని గ్రామస్థులకు ఆదివారం పంపిణీ చేశారు. వెంకటయ్య యాదవ్ సతీమణి పార్వతమ్మతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేసి అయోధ్యలో రామ మందిర నిర్మాణ పనులు పూర్తి చేయుటకు ఆయన ఘనత అమోఘమన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండవలసిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ కాషగోని



యాదయ్య, ఆలయ ప్రధాన అర్చకులు వైద్యుల ప్రవీణ్ కుమార్ శర్మ, కడారి శివ యాదవ్, గానగొని సాయిరాం యాదవ్, వల్లపు శ్రవణ్ గౌడ్, నవీన్ గౌడ్, ఆర్కపల్లి శివప్రసాద్, వార్డు సభ్యుల చింత మదర్ పాలకూర్ల శంకర్ గౌడ్, శివ గౌడ్, గజ్జి యాదయ్య గౌడ్, బోదాసు మని పాల్గొన్నారు.

## గౌడ సంఘ నూతన కమిటి ఎన్నిక



**చిట్యాల, జనవరి 07, ప్రభాతవార్త:**

గౌడ సంక్షేమ సంఘం పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘము సర్వసభ్య సమావేశంలో పెద్ద గౌడ్ మేకల శివ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్య అతిధిగా గౌడ సంఘం సీనియర్ నాయకులు మారగోని ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు. నూతన అధ్యక్షులుగా మారగోని రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పబ్బతి సత్యనారాయణ గౌడ్, కోశాధికారిగా రేకులగడ్డ నర్సింహగౌడ్, ఉపాధ్యక్షులుగా మేకల సురేష్‌గౌడ్, పంతంగి వెంకన్నగౌడ్, ఉయ్యాల మల్లేష్ గౌడ్, పుల్లెంల చంద్రయ్యగౌడ్, కాసుల సత్యనారాయణ గౌడ్, సహాయ కార్యదర్శిలను, సలహాదారులను, కార్యవర్గ సభ్యులును ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈకార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పెద్దగోని మల్లయ్యగౌడ్, మేకల అంజన్‌కుమార్ గౌడ్, గౌడయువజన అధ్యక్షులు మారగోని శ్రవణ్ గౌడ్, చిన్నగౌడ్ బిక్షంగౌడ్, పల్లె వెంకన్న గౌడ్, ముద్దగోని శ్రీనివాస్‌గౌడ్, మాదగోని వెంకటేష్‌గౌడ్, వీరమల్ల అంజయ్యగౌడ్, కునూరి అంజయ్యగౌడ్, బొడ్డు శంకర్ గౌడ్, నేలపట్ల సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయతకు మారుపేరు శివన్నగూడ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**మర్రిగూడ, జనవరి 7 ప్రభాతవార్త**

మండలంలోని శివన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విదార్థులు నాటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. వంగాల యాదిగిరిరెడ్డి అనే పూర్వ విద్యార్థి తన తండ్రి రామిరెడ్డి జ్ఞాపకార్థం రెండు తరగతి గదులు నిర్మిస్తానని హామీ ఇచా ్చరు. జాల వెంకటయ ్య గతంలోనే సీసీ కెమెరాలు ఏర్పాట చేసినట్లు తెలి పారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి గురువులు కుంభ మదన్‌రెడ్డి, సోమారెడ్డి, లాల్‌నాయక్, సర్పచ్ చిట్యాల సబిత యదగిరిరెడ్డి,



మాజీ సర్పంచ్ చెరుకు లింగంగౌడ్, సిరప్రగడ ఆనందరావు, రాపోలు యాదగిరి, చిట్యాల రంగారెడ్డి, పూర్వ విద్యార్థులు వంగాల యాదగిఇరెడ్డి, శ్రీశైలం, ముడిగ నరిసంహ, బోడ వెంకటయ్య, ముడిమాలపు శ్రీను, వెంకట్‌రెడ్డి, నర్మద, ధనమ్మ, ఎల్. వెంకటయ ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్షింతల ఊరేగింపు


**మర్రిగూడ, జనవరి 7 ప్రభాతవార్త**

అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా మండలానికి వచ్చిన అక్షింతల పంపిణీని రామభక్తులు ఆదివారం నిర్వహించారు. మండలంలోన యరుగండ్లపల్లి గ్రామంలో భక్తులు ఊరేగింపుగా ఇంటింటికి వెళ్లి అక్షింతలు అందజేశారు. అయోధ్య రామమందిర తీర్ధ ట్రస్టు నుండి వచ్చిన అక్షింతలను ఆలయం నుండి ఊరేగింపుగా వెళ్తూ అక్షింతలు అందజేశారు. అయోధ్య రామాలయం ప్రాణప్రతిష్ట అనంతరం ప్రతి ఇంట్లో ఐదు దీపాలను వెలిగించి అక్షింతలను తలపై వేసుకోవాలని రామభక్తులు సూచించారు. ఈ కార్యక్రమంలో రామదాస్ శ్రీనివాస్, కాకులవరం కిరణ్‌కుమార్‌రెడ్డి, పంగ యాదయ్య, జమ్ముల వెంకటేష్, మెరుగు శ్రీనివాస్, అజలాపురం శేఖర్, చిలువేరు యాదయ్య, పురోహితులు మనీష్‌శర్మ, రాఘవేందర్, యాదగిరిచారి, స్వామి, వంశీ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## బ్రిటన్ అమ్మాయిని పెళ్లి చేసుకున్న చౌటుప్పల్ యువకుడు

**చౌటుప్పల్, జనవరి 7 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి-లావణ్యల కుమారుడు హేమంత్‌రెడ్డి లండన్‌కు చెందిన హార్లీని ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఆదివారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో హిందూ సాంప్రదాయ బద్ధంగా వివాహ రిసెప్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకట్‌రెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ నేత ఉజ్జిని రత్నాకర్‌రావులు హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించారు. వేడుకల్లో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, రహీం తదితరులున్నారు.